వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 24 జూన్ 2023

నాణ్యమైన ఎరువులు, విత్తనాలనే విక్రయించాలి

ఎరువుల స్టాకు పరిశీలిస్తున్న అధికారులు

వేంపల్లె, జూన్ 23, ప్రభాతవార్త :

రైతులకు నాణ్యమైన పురుగు మందులు, ఎరువులు, విక్రయించాలని వేంపల్లె మండల వ్యవసాయాధికారి కె.రాజేంద్ర ప్రసాద్, వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున ఎటువంటి నకిలీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు విక్రయించినట్లైతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పకుండా బిల్లు రశీదులు ఇవ్వాలన్నారు. అధిక రేట్లకు విక్రయించినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాల వద్ద ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు.

బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : డిఎస్పీ

మదనపల్లెక్రైం, జూన్ 23 ప్రభాతవార్త :

ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ప్రశాంతంగా, సాంప్ర దాయ బద్ధంగా నిర్వహించుకోవాలని మదనపల్లె డిఎస్పి కేశప్ప పేర్కొ న్నారు. జిల్లా ఎస్పి గంగాధర్‌రావు ఆదేశాల మేరకు స్థానిక డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి కేశప్ప ఆధ్వర్యంలో ముస్లిం సోదరులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ బక్రీదు పండ గకు సంబంధించి ముస్లిం సోదరులకు పలు సూచనలు, సలమాలు అందజేశారు. ఆత్మీయత, ఆదరణకు ప్రతీక, త్యాగానికి అద్దంపట్టే బక్రీద్‌ను మదపెద్దల సూచన లతో జరుపుకోవాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, శాంతిభద్రల పరిరక్షణలో భాగంగా సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఇందుకు ముస్లిం సోదరులు అందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. సమావేశంకు హాజరైన ముస్లిం మతపెద్దలు తమవంతు సహకారం అందిస్తామని డిఎస్పి తెలియజేశారు. ఈ సమావేశంలో సిఐలు మురళీక్రిష్ణ, మహబూబ్‌బాషా, సత్యనారాయణ, ఎస్ఐలు సుబ్బారెడ్డి, హరిహరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కడపలో పట్టపగలే దారుణ హత్య..

- కత్తులతో పొడిచి వైసీపీ కార్యకర్త హత్య
- సంధ్యా సర్కిల్‌లో జిమ్‌కు వెళ్లి ఇంటికి వెళ్తుండగా హత్య
- బురకాలతో వచ్చి హత్య చేసిన నిందితులు
- భూ తగాదాలు, సెటిల్‌మెంట్లే కారణమా..?
- రిమ్స్‌లో మృతదేహాన్ని పరిశీలించిన కమలాపురం ఎమ్మెల్యే, ఆర్టీసీ ఛైర్మన్
- మార్చురీ వద్ద మృతుడి భార్య, బంధువుల మిన్నంటిన రోధనలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ ఎండీ షరీఫ్

కడప క్రైం, జూన్ 23, ప్రభాతవార్త:

ఏపీ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వైఎస్ఆర్ జిల్లాలో శుక్రవారం ఉదయం దారుణం చోటు చేసుకుంది. పట్టపగలే కడప నగరం సంధ్యా సర్కిల్‌లో వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చిన్న నాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి(42)ని గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఇతను రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. ఈ ఘటన కడపలో తీవ్ర కలకలం రేపింది. పట్టపగలే నలుగురు వ్యక్తులు విచక్షణారహితంగా కత్తులతో దాడి చేయడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. దాడి జరుగుతున్న సమయంలో ఏమి చేయాలో తెలియక భయంతో పరుగులు తీశారు. ఇటు స్థానికులు, అటు పోలీసులను ఒక్క సారి ఉలిక్కిపడేలా చేసింది. వివరాల్లోకి వెళ్తే.. వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డిపల్లెకు చెందిన చిన్ననాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి వైసీపీ కార్యకర్తగా పని చేస్తున్నాడు. ఇతను కడప నగరంలోని మారుతీనగర్‌లో గత 12 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. శ్రీనివాసులురెడ్డికి మరో వర్గానికి చెందిన వారితో భూ తగాదాలో మనస్పర్థలున్నాయి. దాన్ని మనసులో ఉంచుకొని ప్రత్యర్థులు కాపుకాచి శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డి సంధ్యా సర్కిల్‌లో ఓ జిమ్‌కు వెళ్లి ఇంటికి వెళ్లడానికి మొదటి అంతస్తులో నుంచి కిందికి వస్తుండగా బురకాలో వచ్చిన నలుగురు వ్యక్తులు దారుణంగా పొడిచారు. ఈ ఘటనలో శ్రీనివాసులురెడ్డి అక్కడికక్కడే కుప్పకూలి తీవ్ర రక్తస్రావంతో పడిపోగా నిందితులు పారిపోయారు. అయితే తుది శ్వాసతో కొట్టుమిట్టాడుతున్న శ్రీనివాసులురెడ్డి హత్య చేసిన వారు పారిపోతుండడం చూసి లేచి కొద్ది దూరం నడిచి కుప్పకూలిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అతని భార్య మౌనిక హత్య జరిగిన ప్రాంతానికి చేరుకొని స్థానికులు, పోలీసుల సహాయంతో రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి రిమ్స్‌లోని మృతదేహాన్ని పరిశీలించి హత్య జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. అలాగే కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొనే విధంగా ఆదేశించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే గతంలో శ్రీనివాసులురెడ్డితో కలిసి భూ దందాలు, సెటిల్ మెంట్‌కు పాల్పడిన అదే పార్టీకి చెందిన అతని వర్గానికి చెందిన వారిలో ఇరువురు ఈ హత్యకు ప్రధాన పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. రాజారెడ్డివీధికి చెందిన ఇతని సన్నిహితుడు, అలాగే దేవుని కడపకు చెందిన మరో వ్యక్తి కూడా ఈ హత్యకు ప్రధాన సూత్రదారులుగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీనివాసులురెడ్డి, మరికొందరు రిమ్స్ పరిధిలో సి.కె.దిన్నె మండలం పబ్బాపురం, సిద్దవటం మండలం భాకరాపేట తదితర ప్రాంతాల్లో ఈ భూ కబ్జాలకు పాల్పడి సెటిల్‌మెంట్‌లు, దందాలకు పాల్పడినట్లు హత్య జరిగిన తీరును బట్టి రిమ్స్ మార్చురీ వద్ద వల్లూరు గ్రామానికి చెందిన కొందరు చర్చించుకోవడం గమనార్హం. భూ సెటిల్‌మెంట్‌కు సంబంధించి ప్రత్యర్థి వర్గంలో వారికి ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకపోవడంతోనే శ్రీనివాసులురెడ్డిపై కక్ష పెంచుకొని ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న కడప వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఎస్సై మధుసూదన్‌రెడ్డి, వారి సిబ్బంది అక్కడికి చేరుకొని స్థానికంగా ఉన్న సీసీ పుటేజీని పరిశీలించి జిమ్ సెంటర్, ఇతర ప్రాంతాల్లో హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే కడప డీఎస్పీ షరీఫ్ ఘటనా స్థలానికి చేరుకొని సీఐతో చర్చించి ముద్దాయిలతను త్వరలో అదుపులోకి తీసుకొనేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీనివాసులురెడ్డికి 16 సంవత్సరాల క్రితం భాజీపేట మండలం తిప్పాయపల్లెకు చెందిన మౌనికతో వివాహం జరిగింది. శ్రీనివాసులురెడ్డికి భార్య మౌనికతో పాటు కుమారులు పెద్ద మహదీప్‌రెడ్డి, ప్రభాస్‌రెడ్డి అనే ఇద్దరు కుమారులున్నారు. మహదీప్ 9, ప్రభాస్ 7 తరగతి చదువుతున్నారు. సమాచారం రిమ్స్ మార్చురీ వద్ద భార్య, తల్లి, బంధువుల రోధనలు మిన్నంటాయి. శ్రీనివాసులురెడ్డి హత్య గావించడంతో ఆయన భార్య, తల్లి, సోదరుడు రవి స్తానిక బంధువులు, స్నేహితులు రిమ్స్ మార్చురీ వద్ద రోధించారు. వారి రోధనలు చూసిన స్థానికులు చలించిపోయారు. తన కుమారుడు లేడన్న వార్త తెలుసుకొన్న అతని తల్లి సొమ్మసిల్లిపడిపోయింది. భార్య, పిల్లలను చూసి చలించిపోయారు. వల్లూరు మండలానికి చెందిన బంధువులు, వైకాపా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని కన్నీటి పర్యంటమయ్యారు.

శ్రీనివాసులురెడ్డి హత్యకు నారా లోకేష్ కుట్ర

శ్రీనివాసులురెడ్డి హత్యలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాత్ర ఉన్నట్లు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. ఇటీవల కాలంలో జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన కడప నగరంలో తన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ హత్యకు కుట్ర జరిగి నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు ఈ హత్యకు పాల్పడిన నిందితులను త్వరలో అరెస్టు చేసి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా మృతుని కుటుంబీకులకు హామీ ఇచ్చారు.

బక్రీదు పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి, జూన్ 23 ప్రభాతవార్త :

బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. ఈ నెల 29 నుండి ప్రారంభమయ్యే బక్రీద్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలులో ఎస్పి గంగాధర్‌తో కలిసి వివిధ శాఖల అధికారులు, అన్ని మతాల పెద్దలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మత సామరస్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మత సామరస్యానికి ప్రతీక అని, అందరి సహకారం వల్లనే ఇది సాధ్యమైందని, ఇలాంటి సహకారాన్ని ఇలాగే కొనసాగించాలని కోరారు. బక్రీద్ పండుగను ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తల పై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సున్నితమైన సమస్య వచ్చినా వెంటనే పోలీస్, రెవెన్యూ శాఖలకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. క్రితం ఏడాది లాగానే ఈసారి కూడా అందరూ సంతోషంగా పండుగ జరుపుకునే విధంగా అవగాహన కల్పించాలని, ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తాత్కాలిక జంతు వధశాలలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక పారిశుద్ధ్యం అలాగే అవసరమైన నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, వేస్ట్‌ను దూరంగా జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం కోవిడ్ పూర్తిస్థాయిలో లేకున్నా కోవిడ్ నియమ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. సామాజిక దూరం, శానిటేషన్, మాస్క్ ధరించాలన్నారు. ముఖ్యంగా స్లాటర్ హౌస్ వద్ద గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. బక్రీద్ పండుగను ప్రశాంతంగా శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, మత సామరస్య కమిటి సభ్యులు కూడా తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గంగాధర్ రావు మాట్లాడుతూ బక్రీదు పండుగ సందర్భంగా అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అవసరమైన చోట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బక్రీద్ పండుగను ఇతరులకు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓ రంగస్వామి, రాయచోటి మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి మెనిఫెస్టోతో జగన్‌కు వెన్నులో వణుకు

మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి

రాయచోటిటౌన్, జూన్ 23 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ముఖ్యమంత్రికి వెన్నులో వణుకు పుడుతుందని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని శుక్రవారం తెలుగుదేశం పార్టీశ్రేణులతో చిన్న ముక్క పల్లె పంచాయతీ కుమ్మర పల్లెల్లో జోరుగా నిర్వహించారు, ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దోస్కో దాచుకో అన్న రీతిలో పాలన సాగుతుందని రమేష్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఇసుక మద్యం రేషన్ బియ్యం అక్రమ రవాణా వైసీపీ నాయకులకు కనుసన్నల్లో సాగుతుందని ఆరోపించారు ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం భ్రష్టు బట్టి పోవడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందన్నారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి వార్డులో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో కొనసాగిస్తున్న అవినీతి,అరాచక,నియంతృత్వ పాలన గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సామాన్యులు ప్రతినిత్యం ఉపయోగించే నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్ డీజిల్ విద్యుత్తు ఆర్టీసీ చార్జీలు గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేయడమే కాకుండా మున్సిపాలిటీ పరిధిలో చెత్త పన్ను, ఇంటి పన్ను, నీటి పన్ను ఇలా రకరకాల పన్నులు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపిం చారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కలగానే మిగిలిపోతుం దని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు ఇండ్లు నిర్మిస్తున్నా మని వైసిపి ప్రభుత్వం ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్నప్ప టికీ జగనన్న కాలనీల పేరుతో నివాసానికి పనికిరాని ప్రాంతాలలో అధికారులు ఇంటి పట్టాలిస్తే లబ్దిదారులు అక్కడ ఇల్లు ఎలా కట్టుకుంటారో ప్రభుత్వమే చెప్పాలన్నారు. ఇటుకలు, సిమెంటు, కడ్డీలు,కంకర ఇలా ఇండ్లకు ఉపయోగించే ప్రతి వస్తువు ధరలు ఆకాశంలో ఉండడంతో సామాన్యులు ఇల్లు కట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో ఎక్కడ కనిపించడం లేదన్నారు.ఈ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేశాం రా దేవుడా అంటూ రాష్ట్ర ప్రజలు తమ బాధలను బయటకు చెప్పుకోలేక అల్లాడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిగాజుల ఖాదర్ భాష, రూరల్ అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదర్‌వలి ,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వతన్ నిస్సార్ ,బాబ్జి,జి సుధాకర్ ,కె మదన్ కుమార్ ,మురికినాటి విశ్వేశ్వర రెడ్డి ,సలీమ్ ,సతీష్,సాహుద్ భాష ,రవీంద్ర రాజు ,రామసుబ్బయ్య, సదాశివరాజు, పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష

- ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా

ప్రొద్దుటూరు క్రైం,మైదుకూరు, జూన్ 23, ప్రభాతవార్త:

హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష పడేలా కృషి చేసిన మైదుకూరు అర్బన్ ఇన్‌స్పెక్టర్ చలపతి, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. వివరాలలోకి వెళ్తే.. 9 సంవత్సరాల క్రితం 2014, సెప్టెంబరు 25వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో విజయనగరం వీధి మైదుకూరు టౌన్‌లో నివాసం ఉన్న ముద్దాయి పూజారి సత్యప్ప అలియాస్ సత్యం, పోతి పెద్ద వెంకటేశ్వర్లు ఇంటికి ఎదురుగా ఖాళీ స్థలంలో హోటల్ మరియు కూల్ డ్రింక్ బంకు పెట్టుకొని ఉండగా తన అంగడికి వచ్చే కస్టమర్లతో హోటల్‌లో టిఫిన్ బాగా లేదని చెపుతున్నాడని మరియు స్థలం యజమానికి చెప్పి ఖాళీ చేయిస్తానంటూ ఉన్నాడని సత్యప్ప తన మేనల్లుడు కె.రమేష్, అతని స్నేహితుడు కంఫా రామయ్య సహాయంతో పోతి భూమిరెడ్డి పెద్దవెంకటేశ్వర్లును బంకు వెనక ఉన్న కంప చెట్లలోనికి తీసుకొని వెళ్లి గొంతుకు తాడు బిగించి చంపి ప్రమాదంగా చేయాలని శవాన్ని రోడ్డు పక్కగా వేశారు. ఈ కేసు అప్పటి ఇన్‌స్పెక్టర్ బి.వి.శివారెడ్డి మృతుడు కుమారుడు భూమిరెడ్డి నాగేశ్వరరెడ్డి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేశారు. సాక్ష్యాధారాలతో ముద్దాయికి శిక్ష పడేలా కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.రాంప్రసాద్ రెడ్డి వాదించారు. 2వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జి.ఎస్.రమేష్‌కుమార్ శుక్రవారం ముగ్గురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున జిరామానా విధించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు.

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

రాయచోటి, జూన్ 23 ప్రభాతవార్త :

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అటు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని విధాల రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని పిసిఆర్ గ్రాండ్ లో నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్ అల్లా బకాష్ సిఎల్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పిసిసి అధ్యక్షులు తోపాటు ఎఐసిసి మొయ్యప్పన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ మీడియా చైర్మెన్ నరెడ్డి తులసి రడ్డి హాజరయ్యారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాలని ఆయన సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పక్కన పెడితే వైన్ మాఫియా షాన్ మాఫియా లిక్కర్ మాఫియా వంటి రౌడీ రాజకీయాలే ఎక్కువయ్యాయని ఆయన అన్నారు. ఆసమ్ అభివృద్ధి చెందాలంటే వేలాది మందికి ఉపాధి చూపించి నప్పుడే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో బి అంటే బాబు జె అంటే జగన్ పి అంటే పవన్ అని బిజెపిలో ఐక్యమయ్యాయని అభివృద్ధి మాత్రం శూన్యమని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని నాలుగు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి 9 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు పరిపాలించారు అయినా అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే ఉందని ఆయన అన్నారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ జిల్లా వాసులకు ప్రధానమైనా సాగునీటి ప్రాజెక్ట్ అయినటువంటి అన్నమయ్య ప్రాజెక్ట్ గేట్ల మరమ్మత్తులకు కావలసిన డబ్బును ఇవ్వక పోవడంతో ప్రాజెక్ట్ తెగి ముంపు నివాసితులకు చాలా ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యయ జిల్లా లోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళల సంరక్షణ కోసం చట్టాలు

ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం - కుటుంబ సమస్యలు సత్వర పరిష్కారం

- ఎస్పీ అన్బురాజన్

మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్, మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి. హాజరైన మహిళలు.

బద్వేలు, జూన్ 23 ప్రభాతవార్త :

మహిళల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన చట్టాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎస్పీ అన్బురాజన్ అన్నారు. బద్వేలు పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే డా॥ సుధ, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డిలతో పాటు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లా కేంద్రంలో మాత్రమే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఉండేదని, నేడు సబ్ డివిజన్ స్థాయిలో కూడా కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లో మహిళలు కుటుంబంలో ఎదుర్కొంటున్న సమస్యలు, బయట ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని పరిష్కరించవచ్చన్నారు. ముఖ్యంగా ఇలాంటి చట్టాలను మహిళలు ఉపయోగించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడుతుందన్నారు. వాటిని అధిగమించి వారిలో మనో ధైర్యాన్ని పెంచి జరుగుతున్న అన్యాయానికి న్యాయం చేసి వారు సమాజంలో తలెత్తుకొని నిలబడేలా చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. కుటుంబంలో చిన్న చిన్న కలహాలు వస్తుంటాయని, వాటిని పెద్దవి చేసుకొని విడిపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మహిళలను వేధింపులకు గురిచేసే వారు, విద్యార్థినులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొనే సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు పోలీసులు చొరవ చూపుతున్నారన్నారు. గతంలో మహిళలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, ప్రభుత్వం మహిళల కోసం చట్టాలు తేవడం వల్ల వాటిని అధిగమించగలుగుతున్నామన్నారు. అంతే కాకుండా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లో మహిళా ఎస్ఐను నియమించాలని ఎస్పీని కోరగా వెంటనే స్పందించడం అభినందనీయం అన్నారు. కుటుంబంలో జరిగే అనేక సమస్యలను అధిగమించలేక మనస్థాపానికి గురై ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయని, బద్వేలులో ఎమ్మెల్యే డా॥ సుధ కూడా అందుబాటులో ఉంటారని, మహిళలు వారి సమస్యలను ఆమె దృష్టికి తీసుకువస్తే అధికారుల ద్వారా పరిష్కరించే మార్గం సులభతరం అవుతుందన్నారు. ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అనేక ఇబ్బందులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తెచ్చాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. దయనీయంగా ముందుకెళ్ళినపుడే సమస్యలు పరిష్కారమవుతాయి తప్ప ఎదుర్కోలేక ఆత్మహత్యలకు పాల్పడడం పిరికితనం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వంశీధర్ గౌడ్, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, ప్రభుత్వ పంచాయతీరాజ్ సలహాదారు నాగార్జున రెడ్డి, దేవసాని ఆదిత్యా రెడ్డి, వైస్ ఛైర్మెన్లు సాయికృష్ణ, గోపాలస్వామి, రమణారెడ్డి, పుత్తా శ్రీరాములు, డైరెక్టర్ సుందరరామిరెడ్డి, జడ్పీటీసీ పోలిరెడ్డి, అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు, రూరల్ సిఐ హనుమంత్ నాయక్, పోరుమామిళ్ళ సిఐ సురేష్ రెడ్డి, బద్వేలు అర్బన్ ఎస్ఐ వెంకట రమణ, రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా పోలీసులు, మెప్మా సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలం కనపడితే నకిలీ పట్టా సృష్టించడమే!

అట్లూరు, జూన్ 23 ప్రభాతవార్త :

ఖాళీ స్థలం కనపడితే నకిలీ పట్టాలు సృష్టించి, వాటిని తమ ఖాతాలో వేసుకోవడం కొందరు నాయకులకు పరిపాటిగా మారింది. అందుకు నిదర్శనం విశ్వసనీయ సమాచారం మేరకు మండల కేంద్రమైన అట్లూరు పునరావాస కాలనీ సమీపంలో అత్యంత విలువైన స్థలం సర్వే నెంబర్ 953 లోని 4.17 ఎకరాలలో 80 సెంట్లు, ఈ స్థలానికి పడమట బాగాన కస్తూర్బా పాఠశాల, దక్షిణం, తూర్పు నివాస గృహాలు, ఉత్తరాన తహసీల్దారు కార్యాలయానికి వెళ్ళే ప్రధాన రహదారి ఉండడంతో ఒక నాయకుడు కాని నాయకుడి కన్ను పడింది. ఇంకేముంది తనకు అనుకూలమైన వారి పేర్లతో నకిలీ పట్టాలు సృష్టించుకున్నారు. అలాగే సుమారు 20 నకిలీ ఇళ్ల పట్టాలు సృష్టించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ పట్టాలను సంబంధిత నాయకుడు మాకు ఇళ్ల పట్టాలు ఉన్నాయి, అవన్నీ సర్వే చేసి పెట్టండి అని స్థానిక తహసీల్దారును ఒత్తిడి తేవడంతో స్పందించిన తహసీల్దారు మీ దగ్గర ఉన్న ఆధారాలు తీసుకురమ్మని తెలపడంతో వారు సృష్టించుకున్న నకిలీ పట్టాలను చూసి రికార్డులలో పరిశీలించగ

కార్మిక సమస్యలు పరిష్కరించాలంటూ లేబర్ కమిషనర్‌కు వినతి

– ఏపీఎండీసీ పోరాట యూనియన్

ఓబులవారిపల్లె, జూన్ 23, ప్రభాతవార్త:

మంగంపేట ఏపీఎండీసీ ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికుల సమస్యలు, వారి డిమాండ్లను పరిష్కరించాలని శుక్రవారం హైదరాబాదు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌కు ఏపీఎండీసీ పోరాట యూనియన్ నాయ కులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీఎండీసీ సంస్థ ఔట్ సోర్సింగ్ ట్రైనింగ్ పద్ధతిలో ఉద్యోగాలు చేస్తూ విధులలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇస్తామని ఏపీఎండీసీ యాజ మాన్యం మన పోరాట యూనియన్‌తో అగ్రిమెంటు చేసుకోవడం జరిగిందని మా సమస్యలు పరిష్కార మార్గాలు చూపి ప్రక్షాళన చేపట్టాలని తెలిపారు. ట్రైనింగ్ కార్మికులకు నేరుగా వేతనాలు పంపిణీ చేయాలని అలాగే గ్రాడ్యుటీ నామినీ తీసుకోవాలని సూచించారు. గ్రాటివిటీ అమౌంట్ కాంట్రాక్టర్ ద్వారా ఏపీఎండీసీ యాజమాన్యం చెల్లిస్తామని లేబర్ కమిషనరకు తెలిపడం జరిగిందని అన్ని విధాలా ఏపీఎండీసీ నుంచి కార్మికులకు రాయితీలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వవారు లేబర్ కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో పోరాట యూని యన్ నాయకులు జనరల్ సెక్రటరీ ఆర్.వెంకటేష్, ఈశ్వరయ్య, సుబ్రమణ్యం, రవిశంకర్, సుబ్బరాయుడు, రహంతుల్లా, ప్రకాష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉద్యోగ బదిలీలు..

కడప కార్పొరేషన్, జూన్ 23, ప్రభాతవార్త:

20వ తేదీ నుంచి 22 వరకు జరిగిన ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించారని ఏపీ ఎన్జీవో కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపా ధ్యక్షులు వి.దస్తగిరిరెడ్డి, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్ అన్నారు. శుక్ర వారం కడప వైద్య ఆరోగ్య శాఖ రీజనల్ డైరెక్టర్ డా.కె.వి.ఎస్. అనిల్ కుమార్‌ను ఏపీ ఎన్జీవో నాయకులు కలిశారు. ఉద్యోగ బదిలీలు సక్రమంగా, ప్రశాంతంగా చేసినందుకు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు తిమ్మా రెడ్డి, కోశాధికారి నిత్యపూజయ్య, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలేశ్వర రెడ్డి, సిటీ కోశాధికారి నాగార్జున, పద్మనాభరావు, రామసుబ్బారెడ్డి, హుసేన్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుతో దోపిడికి దిగిన వైసిపి ప్రభుత్వం

ప్రొద్దుటూరు ప్రజాసంఘాలు

ప్రొద్దుటూరు జూన్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల మోత తో వైసిపి ప్రభుత్వం దోపిడీకి దిగిందని ప్రొద్దుటూరు ప్రజా సంఘాలు పేర్కొన్నా యి. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య అధ్యక్షతన స్థానిక పెన్నా నగర్ లోని సిపిఐ కార్యాలయంలో ప్రొద్దుటూరు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం విద్యుత్ నూతన చట్ట సవరణల పేరుతో 2015 నుండి 2025 వరకు సర్చార్జీ ల పెంపు, ఇంధనపు చార్జీలను సామాన్యులపై పన్నుల మోత వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురాగా వైసిపి ప్రభుత్వం తమ ఎంపీలచే ఆమోదం తెలిపి రాష్ట్రంలో చార్జీల మోత మోయిస్తున్నారని విమర్శించారు. సిపిఎం కార్యదర్శి సత్య నారాయణ మాట్లాడుతూ నూతన ధరల పట్టికపై ప్రజాభిప్రాయ సేకరణ లేకుం డానే వైసిపి విద్యుత్ చార్జీల బాదుడు వేస్తోందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్య దర్శి వివిస్ ముక్తియార్ మాట్లాడుతూ డిస్కంలను ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పి ఆయా కంపెనీలకు ప్రజల సొమ్ము దోచిపెట్టి ప్రయత్నానికి రాష్ట్రంలో వైసిపి ప్రయ త్నిస్తుందని విమర్శించారు కాంగ్రెస్ ఇంచార్జి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజ లకు రాయితీలు ఇవ్వాల్సిన బాధ్యత మరిచి రాష్ట్రంలో రాబందుల పీక్కుతినేపాలన కొనసాగుతోందని విమర్శించారు సిపిఐ ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ దక్షిణాదిలో ఏ రాష్ట్రం కూడా ఈ విధానాన్ని అంగీకరించడం లేదని కేవలం వైసీపీ మాత్రమే అన్నారు ఇలియాస్ నరసింహచారి మాట్లాడుతూ కొత్త స్లాబుల మూలంగా వ్యాపార వ్యాధించే సంస్థలు మను గుడ సాధించలేమన్నారు. కార్మిక నాయకులు స్మార్ట్ మీటర్ల బిగింపు సెల్ ఫోన్ లకు రీఛార్జి చేయడం వంటిదేనని అన్నారు. ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లా డుతూ ఐక్యంగా ఈ బిల్లును తిప్పి కొట్టకపోతే ప్రమాదమని తక్షణమే ఉద్యమిం చాలని కోరారు సమావేశంలో ఐఎన్‌టియుసి ఇన్చార్జి ఎల్లయ్య మధు చిన్న వ్యాపార స్తుల సంఘం అధ్యక్షులు వీరయ్య శెట్టి నాయకుడు దస్తగిరి ఎంపీ జే జిల్లా కార్యదర్శి సలీం దళిత సంఘం నాయకుడు ఎల్లయ్య మాదిగ చేనేత సంఘం నాయకులు శివారెడ్డి ప్రతాప్ మహిళా సమాఖ్య నాయకులు ప్రమీల సుజాత మైనారిటీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఉచిత సేవలందించడమే జగనన్న సురక్ష

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 23, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అవసరమైన సేవలను ఉచి తం గా వేగవంతంగా అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్య మని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ఒకటవ వార్డులోని సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు గృహసారధులకు సచివాలయ కన్వీనర్లకు సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసు కుంటూ వారికి అవసరమైన పలు రకాలైన సేవలను ఉచితంగా అందించేందుకు శ్రీకారం చుట్టాలన్నారు జూన్ 23 నుండి జూలై 24 వరకు జగనన్న సురక్ష కార్యక్రమం కొన సాగుతుందన్నారు. ప్రతి వాలంటీర్ గృహసారధుల పరిధిలో ఉన్న 50 లేక 60 కుటుంబాలను కలుసుకొని వారికి అవసరమైన ధ్రువపత్రాల వివరాలను తీసుకుని సచివాలయంలో అందించాలన్నారు. వీటికి సంబంధించిన ధ్రువపత్రాలను ఒక వారంలోగా మంజూరు చేసే ఏర్పాటు చేస్తామన్నారు. సచివాలయ ఎమ్ఎల్ఓ లక్ష్మీ దేవి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి ప్రజలను ఎలా కలుసుకోవాలో ధ్రువపత్రాల సేకరణ ప్రజా సమస్యలు ఎలా తెలుసుకోవాలో వారి కి వివరించారు. రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వ ప్రతినిధులు వైసిపి నాయకులు నిత్యం ప్రజల్లో ఉండే విధంగా కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి ఒకటవ వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మురుగునీటి కాలువల నిర్మాణానికి భూమి పూజ

ప్రొద్దుటూరు జూన్ 23, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం దొర సాని పల్లె గ్రామంలో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మురుగునీటి కాలువల నిర్మాణా నికి సర్పంచ్ ఈశ్వరమ్మ మునివర తో కలిసి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఇప్పటికే సిమెంట్ రోడ్లు మురుగునీటి కాలువలు కొన్ని ప్రాంతాలలో చేపట్టామని తెలిపారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్య లు కాకర్ల నాగశేషారెడ్డి 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి ఎంపీటీసీ మేరీ అశోక్ స్థానిక వైసిపి నాయకులు పునరుద్రారెడ్డి చిన్న రెడ్డి పాతకోట బలరామిరెడ్డి రామ మోహన్ రెడ్డి మరియు వైసీపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై ప్రత్యక్ష ప్రసారం..

ఓబులవారిపల్లె, జూన్ 23, ప్రభాతవార్త:

తాడేపల్లి కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిచే ప్రారంభించిన జగనన్న సురక్ష ప్రత్యక్ష ప్రసార కార్య క్రమం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిం ది. ఈ సందర్భంగా ఏపీటీడీసీ డైరెక్టర్ మరియు మండల కన్వీనర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి, తహసీల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో విజయారావు, ఎంపీటీసీ దుర్గా ప్రసాద్, సర్పంచ్ ఈశ్వ రయ్య, వైఎస్ఆర్‌సీపీ నాయకులు సుకుమార్, టంగుటూరి రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యడవల్లి రమణయ్యకు డాక్టరేట్ ప్రదానం ఆనందదాయకం

మూలే రామమునిరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 23, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ప్రముఖ భాగవతార్ యడవల్లి రమణయ్య కు గౌరవ డాక్టరేట్ ప్రధానం ఆనంద కరమని రిటైర్డ్ టీచర్ మూలే రామ ముని రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో 21వ తేదీ బుధవారం హైదరాబాద్ భాస్కర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారని భాగవతార్ యడవల్లి రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా రమ ణయ్యను మూలే రామ మునిరెడ్డి, జయదేవ్ వర్మ ప్రెస్ క్లబ్ లో అభినందించారు.

వాహనాలను తనిఖీ చేసిన అధికారులు

ఓబులవారిపల్లె, జూన్ 23, ప్రభాతవార్త:

మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న ముగ్గురాయి ఉత్పత్తి పనులను చేపట్టే త్రివేణి ఎర్త్ మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన యంత్రాల ఫిటెనెస్‌ను శుక్రవారం ప్రభుత్వ డీడీ ఎంఎస్ (డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ) అధికారులు తనిఖీ చేశారు. వారు పొక్లెన్లు, ఇటాచీలు, పెద్ద పెద్ద వాహనాలకు సంబంధించి వాటి పనితీరు, ఇంజిన్ కండీషన్ క్షుణ్ణంగా పరిశీలిం చారు. ఎక్కడా ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటూ పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని అధికారులు సురేష్‌బై రాశా తెలి పారు. కార్యక్రమంలో అధికారులు సీపీఓ సుదర్శన్‌రెడ్డి, హెచ్ఆర్డీ నారాయణరెడ్డి, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, జూన్ 23, ప్రభాతవార్త:

కమలాపురంలో గడప గడపకు కార్య క్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు పలు సమస్యలు వివ రించారు. 67శాతం అంగవైకల్యం ఉండి సర్టిఫికెట్ ఉన్నా ఇంత వరకు నా మనవ రాలికి పింఛను రాలేదని ఎమ్మెల్యే దృష్టి కి మహిళ తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే అక్కడున్న అధికారులతో వెంటనే ఈ చిన్నారికి వచ్చే నెల పింఛను వచ్చేలా చేయండని ఆదేశించారు. ఇంకా పలువురు రేషన్‌కార్డులు లేవని, ఇళ్ల సమస్యలున్నాయని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే అర్హులైన వారందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇంటి పట్టాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుం దని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించడమే జగనన్న సురక్ష లక్ష్యం

గోపవరం,జూన్ 23 ప్రభాతవార్త;

మారు మూల గ్రామీణులకు సైతం మెరుగైన సేవలందించడమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యం అని ఎంపిడిఓ హరి నారాయణ అన్నారు. మండలం లోని గోపవరంలో శుక్రవారం జగనన్న సురక్ష సర్వేని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రజలకు అవసరమైన 11 సేవలను ఉచితంగా అందచేస్తూన్నామన్నారు. మీ సేవ వద్ద అందించే పలు రకాలైన దృవీకరణ పత్రాలను ఆ యా గ్రామ సచివాలయాల ద్వారా ఉచితంగా అంద చేస్తామ న్నారు. కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. ప్రజలకు ఏర్పడే సమస్యలను ఎప్పటి క ప్పుడు పరిస్కరిస్తూన్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం జరిగింది. కాగా ప్రజల మన్ననలను పొందిన ఎంపిడిఓ హరి నారా యణ తిరిగి మండల ప్రజలకు అందుబాటులోకి రావడం పట్లా గ్రామీ ణులు ఆనందోతాహాలను వ్యక్తం చేస్తూన్నారు. కార్యక్రమంలో సర్పంచి వెంక ట లక్షుమ్మ, మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి విఆర్ఓ వెంకటేశ్వర్లు, సిబ్బం ది పాల్గొన్నారు.

రామకుప్పం ఎస్సైపై ఎస్టీ ఎస్సీ అట్రాసిటి కేసు నమోదుచేయాలి

మాలమహానాడు నాయకులు డిమాండు

పీలేరు, జూన్ 23 ప్రభాతవార్తః

రామకుప్పం ఎస్సై కృష్ణ య్యపై ఎస్టీ ఎస్సీ కేసు నమోదు చేయాలని మాలమహానాడు రాయ లసీమ జిల్లా సహాయ కార్య దర్శి సుభాష్ డిమాండు చేశారు స్తానిక మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా రామ కుప్పం మండలం ఉన్నిగాని పల్లె మాజీ సర్పంచి మహాదేవి ఈనెల 5వ తేదీ గోవిందపల్లె గ్రామంలో జరిగిన సంఘటనపై రామకుప్పం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. స్తానిక ఎస్సై కేసు నమోదు చేయలేదని కుప్పం సీనియర్ సివిల్ కోర్టు జడ్జిగారికి ఫిర్యాదు చేశారు జడ్జి ఎస్సై కృష్ణయ్యను పిలిచి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని వారికి తగు న్యాయం చేయాలని సూచిం చారు. తనపై జడ్జిగారికి ఫిర్యాదు చేశారని ఎస్సై కృష్ణయ్య ఆగ్రహంతో ఊగి పోతూ కోర్టు ఆవరణంలోనే తన భర్త జయశంకర్‌ను కులంపేరుతో దూషిస్తూ తన పట్ల అసభ్య పదజాలంతో దూసించి వారిపట్ల దైర్జన్యంగా వ్యవహరించి ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు దారులైన దళితుల పట్ల ఎస్సై వ్యవహారశైలి చిత్తూరు జిల్లా ఎస్పీ అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించక పోతే మాలమహానాడు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా ఎస్పీ కార్యాలయం ముట్టడిస్తా మని జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్‌ల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వ హిస్తామని హెచ్చరించారు. కార య్రక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణ్‌కుమార్, మల్లికార్జున, రవీంద్ర లోకనాధం పాల్గొన్నారు.

పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

దువ్వూరు, జూన్ 23, ప్రభాతవార్త:

ఈనెల 29వ తేదీ జరుపుకునే బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఏఎస్సై శ్రీని వాసులు తెలిపారు. శుక్ర వారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో దువ్వూరు మండల శాంతి కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండగలను ప్రశాంత వాతావరణంలో ప్రజలు చేసుకోవాలన్నారు. పండగ సమయంలో ఎటు వంటి సమస్యలు లేకుండా పెద్దలు చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో దువ్వూరులోని మత పెద్దలు పాల్గొన్నారు.

జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఆకస్మిక తనిఖీ

పీలేరు, జూన్ 23 ప్రభాతవార్తః

జిల్లా ఆరోగ్య అధికారి కొం డయ్య ఆదేశాల మేరకు డాక్టర్ ఉషశ్రీ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి పట్టణంలోని స్కాన్ సెంటర్‌లను శశి హాస్పిటల్, ఎస్‌కేఆర్, ప్రసాద్ హాస్పిటల్స్ సాయి లీలానర్సింగ్‌హోమ్, స్టార్‌లైట్ డయా గ్నోస్టిక్‌లను ఆకస్మికంగా తనిఖీచేశారు. స్కాన్ సెంటర్లు అన్ని నిబంధనలు ఖచ్చి తంగా పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్కానింగ్ చేసి లింగ నిర్ధారణ చేయడం చేస్తే చట్ట ప్రకారం నేరం ఏస్కాన్ సెంటర్ నిబం ధనలకు అతిక్రమించ కూడదన్నారు. రిపోర్టు, రికార్డు సక్రమంగా నిర్వ హిం చాలన్నారు. నెలవారి రిపోర్టులు స క్రమంగా సకాలంలో పంపాలని ఆదేశిం చారు. ఆడబిడ్డలను కాపాడు కోవాల్సిన అవసరం సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఎంఓ దేశశిరోమణి, హెచ్ఈ ఉషా రాని, రాజగోపాల్, సూపర్‌వైజర్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా బలిబండి

కె.వి.పల్లి జూన్ 23, ప్రభాతవార్త

మండలంలోని గర్నిమిట్టలో మహా భారత యజ్ఞంలో భాగంగా శు క్రవారం బలిబండి కార్యక్రమం వైభవంగా జరి గింది. ఈసందర్భంగా గ్రామంలోని అన్ని పల్లెలకు బలిబండి తిరిగింది. ఈ సంద ర్భంగా భీముడు వేషదారి ఆహార పదా ర్థాలు తినుబండారాలను సేకరించారు. అనంతరం మహాభారత సంఘటనా స్థలా నికి తెచ్చి వాటిని భక్తులకు పంచి పెట్టారు. కార్య క్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు గజ్జల శ్రుతి, యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు నాలుగవ విడత పోషకాహార పంపిణీ

పీలేరు, జూన్ 23 ప్రభాతవార్తః

స్థానిక ప్రభుత్వాసుపత్రి మెడి కల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ సిబ్బందిచే ఏడు మంది టీబీ వ్యాధి గ్రస్తు లకు నాలుగవ విడత పోషకాహారం శుక్ర వారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రస్తులుకు మంచి పోషకహారం అందివ్వడం వలన త్వరగా కోలుకుంటారని ఇదిరోగికి సమాజానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా టీబీ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకుని పోషకాహారం అందించేవిధంగా సహకరించగలం న్నారు. టీబీ వ్యాధి గ్రస్తులకు రెండవ విడత పోషకాహారం వితరణ చేసిన దాతల వివరాలు డాక్టర్ కరీముల్లా, డాక్టర్ అరుణ,, లావణ్య, సీనియర్ సహాయకులు, వసంత ఫార్మసిస్టు, కీర్తన షాహినా, చంద్రశేఖర్ నాయక్, టీబీ యూనిట్ వైద్యాధికారి, టీబీ సూపర్‌వైజర్ పవన్‌కుమార్, మోహన్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మండలస్థాయి అధికారులు

వేంపల్లె, జూన్ 23, ప్రభాతవార్త :

వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఐదో సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో డ్వీ టీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రి, ఎంపీడీవో మల్లి కార్జున, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఈవో సుబ్బారెడ్డి, ఏవో రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీలు మణిగోపాల్‌రెడ్డి, భారతి, కొండయ్య, వార్డు మెంబర్లు ముత్యాల ఆంజనేయులు, నరసింహగౌడ్, సునీల్ యాదవ్, బండల్ షుకూర్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల ముంగిట రిజిస్ట్రేషన్ సేవలు

సుండుపల్లి, జూన్ 23ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సచివా లయ వ్యవస్థను తెచ్చింది. అందులో భా గంగా రిజిస్ట్రేషన్ సేవలు ప్రజలకు చేరువ కావాలనే ప్రధాన ఉద్దేశ్యంతో సచివాల యాలలో రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. కనుక ప్రజలు అన్ని రకాల రిజిస్ట్రేషన్ సేవలు వినియోగించుకోవలని టి.సుండుపల్లి సబ్ రిజి స్ట్రార్ ఆర్. కేశవప్రకాష్, టి. సుండుపల్లిల సచివాలయంలో గోడపత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో టి. సుండుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సూప రిం టెండెంట్ ఎస్. ఈశ్వరయ్య, సుండుపల్లి సచివాలయ పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు, డిజిటల్ అసిస్టెంట్ నవీన్ గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యకాస రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు

బ్రహ్మంగారి మఠం, జూన్ 23 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఈ నెల 29, 30, జులై 1 తేదీలలో బ్రహ్మంగారి మఠంలో జరగ నున్నాయని వ్య.కా.స అధ్యక్షులు జి.శివ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు గోవిందు, రమణమ్మ, సుబ్బమ్మ, మేరి, హరి, నరసింహ, అజయ్ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం శివ కుమార్ మాట్లాడుతూ దున్నేవారికి భూమి, ఉపాధి కూలీ 600 రూపాయలకు పెంపు, పని దినాలు పెంపు, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఉపాధి నిధులను తగ్గి స్తోందని వారు విమర్శించారు. మూడు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతులలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు దడాల సుబ్బారావు ముఖ్య నాయకులు హాజరు కానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణా తరగతులకు దాదాపు 500 మంది ప్రతినిధులు హాజరు కాను న్నారని, అన్ని వర్గాల ప్రజలు జయప్రదానికి సహకరించాలని కోరారు.

ఎస్సీ స్కాలర్షిప్ పెండింగ్‌లపై రివ్యూ సమావేశం

మైదుకూరు, జూన్ 23 ప్రభాతవార్త :

మైదుకూరు లోని ఎస్సి బాలుర వసతి గృహం -1 నందు జిల్లా సాంఘిక సంక్షేమ ఉప సంచాలకులు శ్రీమతి సరస్వతమ్మ అధ్యక్షతన జిల్లాలోని మైదు కూరు, దువ్వూరు, చాపాడు, కలసపాడు, పోరుమా మిళ్ల, బి.మఠం పరిధిలోని సచివాలయ ఉద్యోగులైన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ మరియు వార్డ్ ఎడ్యుకేషనల్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీస్ తో జగనన్న విద్య దీవెన మరియు ఎస్సి స్కాలర్ షిప్ పెండెన్సీ కి సంబంధించి రివ్యూ సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూఓ, డేవిడ్, మైదుకూరు, దువ్వూరు, చాపాడు, కలసపాడు, పోరుమామిళ్ల, బి.మఠం వార్డెన్లు బాలుడు, మునెయ్య, రామ గుప్త, విజయమ్మ, రమాదేవి, భవాని, సుభాషిణి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ రిజిస్ట్రేషన్లపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తా : ఎమ్మెల్యే

రైల్వేకోడూరు రూరల్, జూన్ 23 ప్రభాతవార్త

రైల్వేకోడూరు ప్రాంతానికి చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులు రాజంపేట డివిజన్ పరిధిలో కన్వర్షన్ లేని స్థలాలకు, ప్లాట్లకు రిజిస్ట్రేషన్‌లు ఆపివేయమని సబ్‌రిజిస్ట్రార్లకు నోటీసులు ఇచ్చారని, దీనిపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి కోడూ రులోని రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకు వినతిపత్రం ఇచ్చారు. ముఖ్యంగా స్థలాల అమ్మకాల్లో లేనిపోని ఇక్కట్లకు గురవుతున్నామని వెంటనే రిజిస్ట్రేషన్ జరిగేవిధంగా కలెక్టర్‌తో చర్చించి న్యాయం చేయాలని రైల్వేకోడూరుకు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఎమ్మెల్యే కొరముట్లకు వినతిపత్రం ఇచ్చారు.

అంబేద్కర్ భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు మం

వైసిపి, టిడిపిలు రెండూ తోడుదొండలే

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్ మోహన్‌రెడ్డి, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు ఇద్దరూ తొడుదొంగలేనని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, టిఎల్.వెంకటేష్‌లు అన్నారు. శుక్రవారం పట్టణం లోని ఎస్‌టియూ కార్యాలయంలో ముఖ్య కారకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరై వారు మాట్లాడుతూ ఏపి విడిపోయిన తరువాత అధికారంలోకి రావడం కోసం ఇరు పార్టీలు కళ్ళబొల్లిమాటలు చెప్పారని తెలిపారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని హామీ ఇచ్చారన్నారు. సచివాలయ వాలంటీర్ల ఉద్యోగాలు ఇచ్చి చేతులు ఎత్తేశారన్నారు. ఇలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు వేసుకుంటూ ఉద్యోగాల రాక నిరుద్యోగులు జూదాలకు, బెట్టింగులకు ఇతర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, సురేష్‌కుమార్, అనసూయ, శోభ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలలో జాతీయ సమావేశం

మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలంలోని పుంగనూరురోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కావలలో శుక్రవారం జాతీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వెంకటసత్యనారాయణ, ఏజెన్‌టియు కలికిరి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంటు సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సదస్సును ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. నూతన వస్తువు కనుగొన్నదాన్ని ఇన్వెస్టన్ అని, పరిశోదన చేస్తే ఇన్నోవేషన్ అంటారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కాన్ఫరెన్స్ సమావేశాల్లో పాల్గొని వారి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు తమిళనాడు, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి విద్యార్థులు 220 పరిశోధన పత్రాలను 193 పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ గంగాదర్‌రెడ్డి, శ్రీలత, సిబ్బంది, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో జాక్‌పాట్ పెడితే లైసెన్స్‌లు రద్దు చేస్తాం

మార్కెటింగ్‌శాఖ ఏడి త్యాగరాజు

మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త :

టమోటా మార్కెట్‌లో వ్యాపారస్తులు జాక్‌పాట్ విదానం పెడితే లైసెన్స్‌లు రద్దు చేస్తామని మార్కెటింగ్‌శాఖ ఏడి త్యాగరాజు తెలిపారు. శుక్రవారం మార్కెట్‌యార్డులో మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, వైస్‌ఛైర్మెన్ వెంకట రమణతో కలసి టమోటా మండీ వ్యాపారస్తులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషన్ తీసుకొన్నా, జాక్‌పాట్ విధానాన్ని అమలు చేసినా తక్షణం మండీ యజమానులకు లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు రైతుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా వ్యాపారుస్థులే బాధ్యత వహించాలన్నారు. యార్డులో రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. వ్యాపార లావాదేవీలకు సంబంధించి రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు సెక్రటరీ అభిలాష్, మండి యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును సందర్శించిన రాందాస్‌చౌదరి

మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్‌లోని చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకును జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు గడిచినా సమ్మర్ స్టోరేజ్‌లోకి చుక్కనీరు కూడా రాలేదన్నారు. పట్టణ ప్రజల దాహర్తి తీర్చే ఈ ట్యాంకు దాదాపు 90శాతం పూర్తి జరిగినా 10శాతం పనులు జరగక నీటిట్యాంకులోకి నీరు చేరలేదన్నారు.సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు పనులు పూర్తి చేసి నీటిని నింపితే ప్రజల దాహర్తి తీరుతుందన్నారు. ఈ పనులుపై నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనకు జనసేన పార్టీ తరపున సిద్ధం అవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో జంగాల శివరామ్, అడపా సురేంద్ర, గ్రానైట్‌బాబు, జనార్ధన్, నవాజ్, సత్య పాల్గొన్నారు.

జాక్‌పాట్ విధానాన్ని ఆపివేయాలని ధర్నా

మార్కెట్‌శాఖ ఏడికి వినతి

మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త:

టమోటా మార్కెట్‌యార్డులో రైతులను నష్టపరుస్తున్న జాక్‌పాట్, కమీషన్ వసూలును ఆపివేయాలంటూ మార్కెట్ శాఖ ఏడి త్యాగరాజుకు శుక్రవారం టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులుతో కలసి ఆయన మార్కెట్‌యార్డు ముందు ధర్నా నిర్వహించారు. మార్కెట్‌యార్డులో వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కమీషన్ వసూలు చేస్తున్నారని ఏడికి వివరించారు. మూడు రోజుల్లో కమీషన్, జాక్‌పాట్ విదానాన్ని రద్దు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ జాక్‌పాట్ విదానాన్ని, కమీషన్‌ను రద్దుపరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలుస్వామి, నవీన్ చౌదరి, వెంకటరణ, నరసింహారెడ్డి, విజయమ్మ పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు ప్రతి ఒక్కరూ సహకరించండి

– ఎంపీడీవో ఆనంద్‌కుమార్

తంబళ్లపల్లె, జూన్ 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని పంచాయతీల మారుమూల గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో ఆనంద్‌కుమార్ సూచిం చారు. శుక్రవారం ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సమీక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జగనన్న సురక్ష పథకంలోని పలు అంశాలను ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. జగనన్న సురక్ష పథకా నికి అదికారులకు ప్రజా ప్రతినిధుల సహకారమందిస్తే వంద శాతం ఫలితాలు సాధిస్తామన్నారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా శ్రీనివాసులు

పులివెందుల, జూన్ 23, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా పులి వెందులకు చెందిన శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఛార్జి తీసుకున్నారు.

కొవిడ్‌లో కారు డ్రైవర్లకు ఇవ్వాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలి

కడప వైద్యవిభాగం, జూన్ 23, ప్రభాతవార్త:

కొవిడ్ సమయంలో కారు డ్రైవర్లను డీఎంఅండ్‌హెచ్‌ఓకు అప్పగించడం జరిగిందని కొవిడ్ నుంచి కారు డ్రైవర్ల బిల్లులు ఇప్పటి వరకు ఇవ్వలేదని వాటిని వెంటనే చెల్లించాలని కె.వెంకట ప్రసాద్, ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొవిడ్ సమయంలో డీఎంహెచ్‌వోకు నెల బాడుగకు కార్లు ఇవ్వడం జరిగిందని కారు డ్రైవర్లు అయిన తమకు రెండు సంవత్సరాలు అయినా ఇంత వరకు బిల్లులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు డీఎంహెచ్‌వోకు విన్నవించుకున్నా మమ్మల్ని పట్టించుకోలేదన్నారు. కలెక్టరు కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో అర్జీ పెట్టుకొని కలెక్టరుకు వివరించామన్నారు. అక్కడ కూడా న్యాయం జరగ లేదన్నారు. మాకు రావాల్సిన కొవిడ్ బిల్లులు ఇవ్వాలని అధికారులను కోరామన్నారు. అప్పట్లో డీఎంహెచ్‌వో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో డా.లక్ష్మీకర్ ఆదేశాల మేరకు కార్లకు బాడుగకు పెట్టడం జరిగింది. ప్రస్తుతం ఉన్న డీఎంహెచ్‌వో నుంచి మాకు సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కార్ల డ్రైవర్లకు కొవిడ్ బిల్లులు ఇవ్వాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో నాగేంద్ర, శోభన్ పాల్గొన్నారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 23ప్రభాతవార్త:

ప్రకాశం జిల్లా రాచర్ల మండలం గౌతవరం యుపి స్కూల్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.ఎస్. నారాయణరెడ్డి సంఘ సేవకులు ఆధ్వర్యంలో ప్రదానోపాధ్యాయులు కాశయ్య అధ్యక్షతన కీర్తిశేషులు డాక్టర్ సత్య నారాయణ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని భవానితనుకు స్థానిక ఉపాధాయిని ఉపాధ్యాయుల ఆర్థిక సహాయ సహకారములతో విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్ట్ ఆఫ్ లింగ్ యోగా టీచర్ బి.ఎస్. నారాయణరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో చిన్నారులు మంచి స్థాయికి ఎదిగి సమాజంలో పేరు ప్రఖ్యాతులతో పాటు గౌరవాన్ని తెచ్చి పెట్టాలన్నారు. ఈ కార్య క్రమంలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు మగులూరి శ్రీకాంత్, బచ్చు గణేష్ మాస్టర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్దురాలు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, జూన్ 23 ప్రభాతవార్త :

అనారోగ్యంతో వృద్దురాలు ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. బాది.తుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. తంబళ్ల పల్లి మండలం దిగువపాళెంకు పంచాయితీ అన్నగారి పల్లికి చెందిన లేట్ ఈశ్వరయ్య భార్య రత్నమ్మ (71) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆస్పత్రిల్లో చికిత్సలు పొందిన నయం కాకపోవటంతో మనస్థాపం చెందిన రత్నమ్మ గురు వారం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృత దేహంకు జిల్లా ఆస్పత్రిలో శవపరీక్షలు పూర్తి చేసి కుటుంబసభ్యులకు అప్పగించారు. తంబళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు

రామసముద్రం, జూన్ 23 ప్రభాతవార్త :

మండలంలోని కురిజల పంచాయితీలో వెలసియున్న శ్రీచౌడేశ్వరి అమ్మవారి కి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అమ్మవారి దర్శనం కోసం క్యూలో నిలబడి మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఏడి

రామసముద్రం, జూన్ 23 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని ఆర్నడింపల్లె పంచాయితీ, ఎలవనెల్లూరు పంచాయితీలలో ఉపాధిహామీ పనులను శుక్రవారం ఏపిడి మధుబాబు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీల ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదన్నారు. ఉపాధిహామీ కూలీలను పెంచాలని అదే విధంగా మండలంలో నాలుగు పంచాయితీల్లో క్షేత్ర సహాయకుల పనులు జరగలేదని విలైనంత త్వరగా భర్తీ చేయాలని ఏపిఓ గౌరీశంకర్‌ను ఆదేశించారు. ఖాళీగా ఉన్న అవసరమైన పంచాయితీల్లో క్షేతసహాయకుల పోస్టులను భర్తి చేయాల్సిందిగా ఏపిఓకు ఆదేశాంచారు. కార్యక్రమంలో ఏడిపి మధుబాబు, జేఈ టెక్నికల్ అసిస్టెంట్లు చిన్నప్ప, గీతా, మాధురి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన..

– వైకాపా యువనేత వీరబల్లి సునీల్‌రెడ్డి

కడప కార్పొరేషన్, జూన్, 23, ప్రభాతవార్త:

దేశంలోని ఇతర రాష్ట్రాలలో లేని విధంగా ఏపీలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమాలు నేరుగా ఇంటి వద్దకే చేర్చేందుకు సచివాలయాలు ఏర్పా టు చేశారని వైసీపీ జిల్లా యువ కన్వీనర్ వీరబల్లి సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కడపలో మీడియాతో ఆయన మాట్లా డుతూ ఏపీలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందోని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్.అవి నాష్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబు ప్రజా సంక్షేమం కోసం నిత్యం పాటుపడు తున్నారని కీర్తించారు. రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తుంటే ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆరోపించారు.

జగనన్న సురక్ష పథకంపై సమీక్షా సమావేశం

పెద్దతిప్ప సముద్రం జూన్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యాల కోసం జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టారని ప్రజలకు ఎన్నో అభివృద్ధి పథకాలు అందజేస్తున్న తరుణంలో ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ తమక శంకర్ తెలిపారు. మండల కేంద్రమైన పిటిఎంలోని వన్ సచివాలయంలో సెక్రెటరీ. వార్డు నెంబర్లు వాల్ ఇంటర్‌లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలకు చిన్న సమస్య ఉన్న దాన్ని పరిష్కరించడానికి సచివాలయాల సిబ్బంది. గ్రామ వాలంటీర్లు గృహ సారథులు. సచివాలయాల కన్వీనర్లు ఈ కార్యక్రమాన్ని 30 రోజులు పాటు ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని సర్పంచ్ తమ శంకర్ తెలిపారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరు ఢీకొని మహిళ మృతి

రాజుపాలెం, జూన్ 23 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలో శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరు డీకొని భూతూరు ఈశ్వరమ్మ(55) అనే హహిళ మృతి చెందినది.విరాలలోకి వెళ్ళితే పెన్నానది నుండి అక్రమంగా ఇసుకను రాత్రివేళల్లో తరలిస్తున్న ట్రాక్టర్లు రాజుపాళెంలో వేగంగా వెలుతున్న క్రమంలో ఒక మహిళ ట్రాక్టరు క్రింద పడి అక్కడికి అక్కడే మృతి చెందినపది. ఈవిషయమై యస్ఐ రాజగోపాల్ కేసు నమోదు చేపసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లను, డ్రైవరును అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించండి

తంబళ్లపల్లె, జూన్ 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో భాగంగా మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని ప్రత్యేక అధికారి త్యాగరాజు సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని గోపిదిన్నె పంచాయతీలో ఉపాధి హామీ పనులపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పంచాయతీలో పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులకు కూలీలు పెద్దఎత్తున తరలి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కల పెంపకం నిర్వహణ బాగుందని అక్కడక్కడ చనిపోయిన మొక్కలు తిరిగి నాటి సంరక్షించాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీలో భాగంగా రైతులు పండ్ల తోటల పెంపకం విరివిగా చేపట్టి భవిష్యత్తులో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. పండ్ల తోటల పెంపకంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ గొబ్రేనాయక్‌కు సూచించారు. ఆయన వెంట ఏపీవో అంజనప్ప, ఇంజినీర్ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్ శేఖరమ్మ, సర్పంచ్ సుదాకర్‌రెడ్డి, కూలీలు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల విచ్చలవిడి దోపిడీ అరికట్టాలి..

కడప ఎడ్యుకేషన్, జూన్ 23, ప్రభాతవార్త:

కడప జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేటు ఆయా పాఠశాలల ప్రింటింగ్‌తో పుస్తకాల విక్రయాలు జోరుగా సాగిస్తున్నారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజే షన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఆరోపించారు. రకరకాలైన పద్ధతులతో పుస్తకాలు ముద్రించి పాఠశాలల పేర్లు వేసుకొని రూ.20 పుస్తకాన్ని రూ.100కు అమ్ముతూ 20 రకాల పుస్తకాలు ఇచ్చి విద్యార్థుల దగ్గర వేల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనిఫాం జత రూ.300 విలువ చేసే దానిని రూ.1000 వసూలు చేసుకుంటున్నారన్నారు. పుస్తకాలు అమ్మకాలు అమ్మే నిబంధనలు లేకున్నా గోడౌన్లను ఏర్పాటు చేసుకొని జోరుగా విక్రయాలు సాగిస్తున్నారు. విద్యాశాఖాధి కారులు తనిఖీలు నిర్వహించడంలో విఫలమయ్యారని తక్షణమే జిల్లా అధికారులు జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలను తనిఖీ నిర్వహించి అదే పనిగా పుస్తకాలు అమ్ముకోవడం కోసం ఏర్పాటు చేసుకున్న వాటిని స్వాధీనం చేసుకొని అటువంటి పాఠశాలలను వాటి గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఆర్ఎస్ఓ) ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు రాజు పాల్గొన్నారు.

పవిత్ర చదువు బాధ్యత నాదే..

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

బి.కొత్తకోట, జూన్ 23, ప్రభాతవార్త:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఓ అనాథ బాలిక చదువు బాధ్యత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తీసుకోవడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. బి.కొత్తకోట మండలం కోటా ఊరు సచివాలయ పరిధిలోని గుండ్లగుట్ట వారిపల్లిలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విస్తృతంగా పర్యటించారు. అదే సమయంలో ఓ ఇంటి వద్ద ఇరువురు బాలికలను చూసి విచారించగా వారి తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెంది అనాథలుగా మిగిలినట్లు గుర్తించాడు. అందులో పెద్ద కుమార్తె పవిత్ర నర్సింగ్ చేస్తూ ఆర్థిక పరిస్థితి లేక ఇంటి వద్దనే నిలిచిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేకి మనసు చివుక్కుమంది. వెంటనే స్పందించి మదనపల్లి కృష్ణచైతన్య కాలేజీకి ఫోన్ చేసి పవిత్ర చదువుకయ్యే ఖర్చు మొత్తం నేనే భరిస్తానని చెప్పడంతో ఆ నిరుపేద బాలికలు ఆనందంతో ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని మన సున్న మారాజుగా జేజేలు పలికారు. నాడు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మండ లంలోని బీరంగికి చెందిన కీర్తి ఆరోగ్యంపై స్పందించి గొప్ప మనసు చాటుకోగా నేడు ఆయన పెనుతండ్రి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పవిత్ర పాలిట దేవునిగా నిలిచాడు. నిరుపేదలు, అనాథలను సకాలంలో ఆదుకోవడంలో పెద్దిరెడ్డి కుటుంబానికి మరెవరూసాటి రారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జనభగీరథి అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధికి దోహదపడతాయి : సిడిపిఓ

రామాపురం జూన్ 23, ప్రభాతవార్త

జన భగీరథి ప్రోగ్రాంతో అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధికి దోహదపడుతుందని లక్కిరెడ్డిపల్లె ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని సరస్వతి పల్లి గ్రామంలో సరస్వతి పల్లి అంగన్వాడి కేంద్రంలో జన భగీరథి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లలకు అన్నప్రాసన చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ నుండి చిన్న పిల్లలకు గర్భవతులకు అందిస్తున్న సేవలు గురించి తెలియ పరిచారు పిల్లలు జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు అత్యంత విలువైనవి మూడేళ్ల వరకు తల్లి ఒడికి ఇంటికి పరిమితమైన పిల్లలు తరువాత బయట ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తారన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తారన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ అరుణమ్మ హుస్సేన్ బి అంగన్వాడి కార్యకర్తలు విజయలక్ష్మి రహజాన్ ఝాన్సీ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోసువారిపల్లె వెంకటేశ్వర స్వామి ఆదాయం రూ.4.66లక్షలు

తంబళ్లపల్లె, జూన్ 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె లో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి హుండీ పరకామణి లెక్కింపు ద్వారా రూ.4,66,350 ఆదాయం సమకూరింది. శుక్రవారం ఆలయంలో టీటీడీ అధికారులు నాగరాజు, దామోదరం, చంద్రమోహన్‌లు కోసువారిపల్లి గ్రామ పెద్దల సమక్షంలో స్వామి వారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఏడాదిగా ప్రజల నుంచి హుండీ ద్వారా ఈ ఆదాయం సమకూరిందని విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ అధికా రులు, కోసువారిపల్లె గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

సీఎం సొంత జిల్లాలో క్షీణించిన శాంతిభద్రతలు

– టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, జూన్ 23, ప్రభాతవార్త:

జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అరాచకాలు మితిమీరి పోతున్నాయని ఆయన సొంత జిల్లాలో శాంతి భద్రతలు క్షీణించాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చాక యథేచ్ఛగా భూ ఆక్రమణలు, క్రికెట్ బెట్టింగ్, ఇతర అసాంఘిక కార్యక్రమాలు పెట్రేగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో వైసీపీ నాయకుల అండదండలతోనే హత్యలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు విఫలం చెందారని విమర్శిం చారు. పక్క రాష్ట్రాల నుంచి వ్యాపారస్థులు వచ్చి కడప జిల్లాలో పెట్టుబడి పెట్టా లన్నా భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీలు ఇలాంటి ఘటనలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో శాంతిభద్రతల విషయంపై రాష్ట్ర డీజీపీకి కూడా లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

ప్రతి విద్యార్థి బడిబాట పట్టాలి

రామాపురం, జూన్ 23, ప్రభాతవార్త

ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిఎస్టియు రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ సయ్యద్ మజహరుల్ హక్ అన్నారు. శుక్రవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు జగ

ప్రత్యేక అలంకారంలో దుర్గమ్మ అమ్మవారు

బద్వేలు, జూన్ 23 ప్రభాతవార్త :

ఆషాడ మాసం బ్రహ్మోత్సవాలలో భాగంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన శ్రీ దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు గోరింటాకుతో ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాత అమ్మవారికి అభిషేకం, చీరె, ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాడ మాసం ప్రారంభమైన నేపథ్యంలో అమ్మవారు ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకారంలో దర్శనమివ్వడం నేడు గోరింటాకుతో భక్తులకు దర్శనమిచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే దుర్గా మాతకు ప్రీతికరమైన ఆషాడ మాసంలో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు శుక్రవారం యాదాళ్ళ సుబ్బారావు, ధర్మపత్ని లలిత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

వైసీపీ ప్రభుత్వంలో ఇంటి ముంగిటకే వైద్య సేవలు

– రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం

బ్రహ్మంగారి మఠం, జూన్ 23 ప్రభాతవార్త :

ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంటి వద్దకే వైద్య సేవలను అందించడం జరుగుతుందని రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం అన్నారు. ఈ సందర్భంగా వార్తా విలేకరితో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ఇంటి వద్దనే వైద్య సేవలు అందే విధంగా ముందడుగు వేసిందన్నారు. ప్రతి కుటుంబానికి, కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య సమస్యలకు చికిత్సలు అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,810 కోట్లతో 10,032 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మిస్తోందని, ఈ క్లినిక్‌లలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ 24 గంటలు అందుబాటులో ఉంటారని, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులను, ఆ యా గ్రామాలలోని ప్రజలకు ఉచితంగా అందిస్తారన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికే పరిమితమైన వారి కోసం స్వయంగా గడప వద్దకే వెళ్ళి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుందని, మన రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. విద్య, వైద్యం తదితర రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. అలాగే కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి సంక్షేమ పథకం ప్రజల ముంగిటకే సచివాలయ వ్యవస్థ ద్వారా తీసుకుపోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. రాబోవు ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆదరించాలన్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ

వేంపల్లె, జూన్ 23, ప్రభాతవార్త :

వేంపల్లెలోని భవిత కేంద్రంలో ఉన్న దివ్యాంగ చిన్నారులకు జగనన్న విద్యా కానుకను శుక్రవారం ఎంఈవో స్టాలిన్‌ఐజాక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. దివ్యాంగ చిన్నారులకు ఎటువంటి లోటులేకుండా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాలలో హెచ్ఎం నరసింహారెడ్డి అందించిన నోటుపుస్తకాలు, పెన్నులు ఎంఈవో చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో రిటర్డ్ హెడ్మాస్టర్ వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు రాజేశ్వరమ్మ, ఉమామహేశ్వరి, ఐఈఆర్టీలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

సుండుపల్లి, జూన్ 23ప్రభాతవార్త:

పారిశుద్ధ్యం, వీధి దీపాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు తెలిపారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం పంచాయతీ సహాయకులతో పారిశుద్ధ్యం పనులు నిర్వహించినట్లు తెలిపారు. రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారాన్ని తొలగించి బాటసారులకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేశామని తెలిపారు. అలాగే మండల కే ంద్రంలోని పురవీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బంది ట్రా క్టర్ సహాయంతో డంపింగ్ యార్ డ్‌కు తొలగించడం జరిగిందని తెలిపారు. ఎక్కడైనా పారిశుద్ధ్య సమస్య ఉంటే స్థానికులు పంచాయతీ సిబ్బందికి కానీ, అధికారులకు కానీ తెలియజేయాలిన కోరారు. మండల కేంద్రంలో పాడైపోయిన వీధి దీపాలను రిపేరు చేయించడం జరిగిందన్నారు. కొన్నిచోట్ల వీధి దీపాల కొరత ఉంది,

శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజలు

రాయచోటి టౌన్, జూన్ 23ప్రభాతవార్త:

పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వాములు శ్రీ భద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుటుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి శ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 23ప్రభాతవార్త:

గడప గడపకు మన ప్రభుత్వ ం కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పంచాయతీ రాజ్ అడ్వైజర్ నాగార్జునరెడ్డి, తదితర నాయకులు శుక్రవారం ప్రజా సమస్యలను అడిగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి, సచివాలయ స్థాయి అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందివ్వడమే జగనన్న సురక్ష

ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, జూన్ 23 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ఎంపిడిఒ కార్యాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఒ సౌభాగ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల్లో ఉన్న వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రస్తుతం అందిస్తున్న పథకాలు అర్హులకు చేరుతున్నాయా లేదా అని ఒకవేళ అర్హులకు పథకాలు అందనివారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకోవాలని అన్నారు. నవరత్నాలు చాలామంది నిరుపేద ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ జగనన్న సురక్ష పథకంలో 11 రకాల సేవలు ఉచితంగా ప్రజలకు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని వాలంటీర్‌లు తమ పరిధిలోని ఇంటింటికి వారంలో 3 రోజులు కేటాయించాలని, అప్పుడు ప్రజలకు ఉన్న సమస్యలపై అవగాహన వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దారు వైఎస్ సత్యానంద్, డిప్యూటీ తహశిల్దారు మోహన్‌కృష్ణ, బిఎల్ఒ శ్రీనివాసులు, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు కలీం, వైఎస్ఆర్‌సిపి నాయకులు గండికోట సుబ్బారెడ్డి, నాగేంద్ర, గృహసారథులు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

ఉపాది కూలీల సమస్యలు పరిష్కరిస్తాం

రాజంపేట అర్బన్, జూన్ 23 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాదిహామి పథకం కింద కూలీలు సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించేందుకు కృషి చేస్తామని బిజెపి పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడులు హామీ ఇచ్చారు. శుక్రవారం వారు సీతారాంపురం, పోలి గ్రామాల్లో ఉపాది పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఉపాది పథకం ద్వారా జరుగుతున్న లబ్ది గురించి తెలుసుకున్నారు. ఉపాదిహామి పథకంలో సమస్యలు ఉన్నట్లయితే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని పేర్కొన్నారు. కూలీ సొమ్ము చెల్లింపుల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీమోర్చ ఉపాధ్యక్షుడు షబ్బీర్‌అహ్మద్, మహిళా మోర్చ జిల్లా నాయకురాలు సునీత నారాయణవర్మ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం

నందలూరు, జూన్ 23 ప్రభాతవార్త

2023 సంవత్సరంలో జరిగిన ప్రమోషన్... బదిలీల్లో నందలూరు మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఇఒ-1 గంగిరెడ్డి, ఎంఇఒ-2 అనంతకృష్ణ, ఉపాధ్యాయులు ఎల్.చంద్ర ఓబుల్‌రెడ్డి, బివి సుబ్బరాయుడు, కె.రమేష్‌జోషి తదితరులను యుటిఎఫ్ నందలూరు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నందలూరు హైస్కూల్లో ఘనంగా సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విద్యాభివృద్ధి పరంగా నందలూరుకు కీర్తి ప్రతిష్టలు పెరిగాయని తెలిపారు. వృత్తిపరంగా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు షేక్ రవూఫ్‌బాషా, ఎస్.శామ్యుల్, జి.కృపానందం, ముక్కర హరినాథ్, శివవరప్రసాద్, నూకల నరసింహులు, సుధాకర్, ఇమాంబాషా, ఆరెం చిన్నరెడ్డన్న, ఆనంద్, నిత్యపూజ, రమణ, పిచ్చయ్య, కిరణ్‌బాబు, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరినా స్పందించకపోతే ఎలా?

ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటరి శేఖర్

రాజంపేట అర్బన్, జూన్ 23 ప్రభాతవార్త

రాజంపేట డిపో పరిధిలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు పలుమార్లు కోరినా స్పందించకపోతే ఏమి చేయాలని ఆందోళన తప్ప ప్రత్యామ్నాయం ఏముందని ఎంప్లాయీస్ యూనియన్ రాజంపేట డిపో సెక్రటరి బిసి శేఖర్ అన్నారు. శుక్రవారం డిపో వద్ద జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ డిపో ట్రాఫిక్ విభాగం అధికారులు, సూపర్‌వైజర్‌ల కారణంగా ఉద్యోగుల్లో తీవ్రమైన అలజడి నెలకొందన్నారు. డ్యూటీలు బుకింగ్ విషయంలో, సెలవులు మంజూరు చేసే విషయంలోను ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి చర్చించినా స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. సంస్థ నిబంధనల మేరకు సీనియారిటి ప్రామాణికంగా డ్యూటీలు బుక్ చేయాలని డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పలుకుబడిని ప్రామాణికంగా చేస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు. డ్రైవరు, కండక్టర్లకు డ్యూటీలు బుక్‌చేసి డిపోకు వచ్చిన తర్వాత బస్సు లేదని చెప్పి బలవంతంగా లీవులు వేసే విధానాన్ని మానుకోవాలని కోరారు. ఫిక్స్‌డ్ రూటు, ఫిక్స్‌డ్ బస్సు విధానంలో బస్సుల లిస్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్పేర్‌లో ఉన్న ఉద్యోగులకు బలవంతంగా సెలవులు వేయకుండా ప్రధానకూడళ్లలో 'లోడస్'గా వాడుకొని మస్టర్ ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు సరైన విశ్రాంతి ఇచ్చేవిధంగా నిర్ణయం తీసుకోవాలని డిపో మేనేజర్‌కు ఎంప్లాయీస్ యూనియన్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ నేతలు చలపతి, అడిషనల్ డిపో సెక్రటరి సుబ్బయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్, చంద్రమౌలా, రత్నం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నపై తమ్ముడు కత్తితో దాడి

– తీవ్ర గాయాలు

చిన్నమండెం, జూన్ 23ప్రభాతవార్త:

మండల పరిధిలోని దేవగుడిపల్లి గ్రామం జల్లా వాండ్లపల్లి సమీపంలో మదనపల్లి రాయచోటి ప్రధాన రహదారిలో కస్తూరిభా బాలికల పాఠశాల సమీపంలో అన్నపై తమ్ముడు కత్తితో దాడి చేసిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోట చేసుకొంది. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రాయచోటికి చెందిన షేక్ బాషాఅలీ, షేక్ సయ్యద్ బాషా అనే ఇద్దరు అన్న దమ్ములు. వారు షేక్ బాష వలి కొడుకు 12 సంవత్సరాల యాసిన్ షేక్‌తో కలిసి ముగ్గురు ఒకే టూవీలర్ వాహనం రాయచోటి నుండి చిన్నమండెం వైపు ప్రయాణిస్తూ ఉండగా దేవగుడిపల్లి వద్ద కస్తూరిభా స్కూల్ వద్దకు చేరేసరికి షేక్‌బాషా అలీ కత్తితో తన అన్న అయినటువంటి షేక్ సయ్యద్ బాషాపై దాడి చేయగా చేతులకు, తలకు తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. బాధితుడు గాలివీడులో ఉర్తూ టీచర్‌గా పనిచేస్తున్నాడు. అతను చిన్నమండెం పోలీసుస్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేయడంతో ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

వాసవీమాతకు ఆషాడ మాస పూజలు

బద్వేలు అర్బన్, జూన్ 23 ప్రభాతవార్త :

ఆషాడ మాసం పురస్కరించుకొని శుక్రవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి ఆవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు సముద్రాల మాధవీ లత, సెక్రటరి పెసల శ్రీవాణి, ట్రెజరర్ దరిశా సౌజన్య, స్పీకర్ సముద్రాల స్వర్ణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ సుప్రజాతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో వాసవీ అమ్మవారికి ఆషాడ మాసం ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా మెహందీ కార్యక్రమాన్ని చేపట్టి, అనంతరం అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన మహిళలందరికీ గోరింటాకు, కోన్లు అందజేశారు. అనంతరం వాసవీ మాత గుడి ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు మహిళలు, భక్తులు భక్తి శ్రద్ధలతో వాసవీ అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం వాసవీ మాతకు గోరింటాకుతో చేపట్టిన ప్రత్యేక అలంకారం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, పబ్బతి శ్రీదేవి, జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలిత, సెక్రటరి గంగిశెట్టి ధనమ్మ, పేర్ల కళ్యాణి, గొంట్లా కుమారి, బచ్చు తయారమ్మ, నాగలక్ష్మి, బచ్చు పార్వతితో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్ కాంపౌండ్ వాల్‌కు భూమిపూజ

బద్వేలు అర్బన్, జూన్ 23 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని విద్యా నగర్‌లో ఉండే అంబేద్కర్ భవనం కాంపౌండ్ వాల్‌కు 15 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులతో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భవనానికి అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక నిధులతో రూ.15 లక్షలు వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కృషి చేయడం జరిగిందని, మరి కొంత ప్రత్యేక నిధులతో అంబేద్కర్ భవనానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సగర కార్పోరేషన్ ఛైర్మెన్ రమణమ్మ, అడా ఛైర్మెన్ గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ సుందర రామిరెడ్డి, వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి, వైస్ ఛైర్మెన్ సాయికృష్ణ, గోపాలస్వామి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, వెంకటేశ్వర్లు, గానుగపెంట రమేష్ బాబు, గొడుగనూరు ప్రతాప్‌తో పాటు సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య, దళిత నాయకులు శిఖామణి, చిన్నయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

– ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు వినతి

బద్వేలు అర్బన్, జూన్ 23 ప్రభాతవార్త :

బద్వేలు, గోపవరం, బి.కోడూరు మండలాల్లోని చర్మ కార్మికుల నిరుద్యోగులకు చిన్నపాటి పరిశ్రమ ట్రైనింగ్ సెంటర్ ద్వారా వారికి జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో 2017 సంవత్సరంలో లెదర్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ (లిడ్ క్యాప్) డిస్ట్రిక్ట్ రూరల డెవలప్‌మెంట్ ఏజన్సీ (డిఆర్‌డిఏ) కడప వారి ద్వారా బద్వేలు మండలం చెన్నంపల్లె పొలం సర్వే నెంబర్ 1580/బి లో 3.64 ఎకరాలు రాళ్ల భూమిని చర్మకారుల లెదర్ పార్కుకు కేటాయించడం జరిగిందని, ఆ స్థలం నందు లిడ్ క్యాప్ ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని శుక్రవారం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధాను వైసీపీ నాయకులు గొడుగనూరు ప్రతాప్, దళిత నాయకులు కె.ఓబయ్య, యర్ర ఓబయ్య, బాలయ్య, ఆర్.ఓబయ్య, సుధాకర్, మల్లిఖార్జున, శీనుతో పాటు పలువురు కలిసి వినతిపత్రం అందించారు.

సర్వాంగ సుందరంగా ప్రత్యేక స్టేడియం రూపుదిద్దుకోవాలి

రాయచోటి, జూన్ 23ప్రభాతవార్త:

సర్వాంగ సుందరంగా క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకోవాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. శుక్రవారం రాయచోటి పట్టణం నక్కావాండ్లపల్లె సమీపంలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. ప్లేగ్రౌండ్, ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అథ్లెటిక్ ట్రాక్, ప్లడ్ లైట్లు, రహదారుల నిర్మాణాలు, పెవిలియన్ బిల్డింగ్, గ్యాలరీ తదితర నిర్మాణాలపై ఆర్‌అండ్‌బి అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్‌అండ్‌బి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గిరీశ్ వరరావుతోనూ, గుత్తేదారులుతో ఆయన కూలం కుషంగా చర్చించారు. ఆగస్టు లోగా నిర్మాణపు పనులను పూర్తి చేయాలని సూచించారు. స్పోర్ట్స్ విజేజ్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. అనంతరం సుండుపల్లి పక్కన వివి ధ దశల్లో ఉన్న టిక్కో ఇళ్లను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, జడ్పీటిసి వెంకటేశ్ వర రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, తిరుపాల్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుబ్ర మణ్యం తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణ.. అందరి బాధ్యత

వేంపల్లె, జూన్ 23, ప్రభాతవార్త :

మలేరియా మాసోత్సవాలు, శుక్రవారం డ్రైడే సందర్భంగా తాళ్లపల్లెలో వైద్యాధికారి డాక్టర్ స్వాతిసాయి ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్‌సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. అబేట్ పిచికారి చేసి మలేరియా, డెంగ్యూ వ్యాధుల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్వాతిసాయి మాట్లాడుతూ మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్‌ఫెక్ట్ అయి ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసాబేగం, సీహెచ్‌వో వెంకటరత్నం, సూపర్‌వైజరు వెంకట లక్ష్మమ్మ, భాస్కర్, హరి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మద్దిలేటి, పి.డి.
శివ ప్రసాద్, ఇంటర్నల్ పి.డి.
రెడ్డయ్య నాయుడు - ఎపి.డి
హైదర్ వలీ - ఎం.పి.డి.ఓ.